  


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 20 జూన్ 2025 పేజీలు 12


## తాండూరుకు పాకిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం...

- రాష్ట్రంలో రచ్చరచ్చగా సాగుతున్న సంగతి తెలిసిందే
- తాండూరులో ఐదు కాదు,మరి కొందరు
- ఇందులో కొందరు డబుల్ గేమ్ ఆడిన వాళ్ళు ఉన్నట్లు
- రెండు,మూడు రోజుల్లో హాజరు కావాలి అని,ఫీలిమ్ నగర్ పిఎస్, నుండి ఫోన్లు



తాండూరు ,మేజర్ న్యూస్(జూన్ 19) :తెలంగాణ రాష్టంలో కొన్ని నెలల నుండి తీవ్ర దూ మారం,ఉత్కంటత రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు వికారాబాద్ జిల్లా తాండూరుకు పాకింది,ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారితో పాటు, మరికొందరు ఉన్నారు.ఇందులో ప్రస్తుతం వరకు పోలీస్ అధికారులు ఐదు మందికి ఫోన్స్ చేసినట్లు వెల్లడైన, మరి కొందరు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. తాజాగా రెండు రోజుల క్రితం హైదరాబాద్ నగరంలోని ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి రాఘవేందర్ అనే సబ్ ఇన్స్పెక్టర్ ఫోన్లు చేశారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ కి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధార సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, వికాస్ జ్యోషి, విష్ణు, తో పాటు ప్రభుత్వఉద్యోగి ఐన టీచర్ నర్సిరెడ్డి ఉన్నారు.వీరితో పాటు మరి కొందరు ఉన్నట్లు పేరు చెప్పడానికి ఇష్ట పడని ఒక్క పోలీస్ అధికారి సూర్య ప్రతినిధి తో చెప్పారు. ఇందులో ఇద్దరు సీనియర్ నేతలైన ధార సింగ్, సంపత్ కుమార్ లు మాట్లాడుతూ.... మిగతా 3లో

## పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 19): పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ పట్టణం మరియు మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ పట్టణానికి చెందిన 359 మంది మరియు వికారాబాద్ మండలానికి చెందిన 254 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు.దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పనిచేస్తుందని ఆయన తెలిపారు.అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. మిగతా 3లో

## చిల్లరగాళ్ళ కన్నా కేటీఆర్ మాటలు దారుణం

- ప్రతిపక్షాలు అరిస్తే ప్రజా వ్యతిరేఖత కాదు
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూచే వారిని ఉరితీయాలి
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 19): పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి నేడు రోడ్లపై చిల్లరగాళ్ల కన్నా ఘోరంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని, చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే తరుణంలో నోరుపారేసుకున్నంత మాత్రాన సుద్దపూసలు కారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మిగతా 3లో

## విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపిన... ఎమ్మెల్యే సబితా రెడ్డి

- ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి ఎమ్మెల్యే
- విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన మాజీ విద్యాశాఖ మంత్రి

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 18):మీర్ పేట్ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సాన్నిహితంగా మాట్లాడిన మాజీ విద్యా శాఖ మంత్రి, వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలపై ఆసక్తి చూపుతూ, ఉపాధ్యాయులతో కలిసి శిక్షణా విధానాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఓ హర్షాతిరేక వాతావరణాన్ని సృష్టించిన ఎమ్మెల్యే , వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్శనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడి అమానుషం తక్షణమే యుద్ధాన్ని ఆపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, వర్గ సభ్యు రాలు పశ్య పద్మ డిమాండ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 19)పాలస్తీనా గాజానగరం పై ఇజ్రాయిల్ అమానుష దాడి సరైనది కాదని తక్షణమే ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, వర్గ సభ్యురాలు పశ్య పద్మ డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతం లోని అమెరికన్ కన్సలేటన్సీ కార్యాలయం ముందు పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడి నిరసిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశ్య పద్మ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ ,ఎం. ప్రభు లింగం, జిల్లా సమితి సభ్యులు కే చందు యాదవ్ ఆనంద్ గౌడ్, విజయనంద్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ సీనియర్ నాయకులు శంకరయ్య తదితరులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారుగండిపేట మండలం నార్సింగ్ పోలీస్ స్టేషన్ పద్మ తో పాటు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యను ఉంచారుఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలసీన దేశం గాజానగరం పై పలు దఫాలుగా అను రసాయన బాంబులను ప్రయోగించి అమాయక ప్రజలను అమానుషంగా చంపడం దుర్మార్గమని యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని ఇజ్రాయిల్ దేశానికి వివిధ దేశాల నుండి వెళ్లే ఆహార ఇతర వస్తువులను దిగుమతి చేయకుండా కఠినమైన చర్యలు తీసుకొని యుద్ధాన్ని ఆపాలని ఆమె డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ బిజెపి వైఖరి స్పష్టం చేయాలని ఇలాంటి యుద్ధాలకు అనుకూలమా వ్యతిరేకమా తన అభిప్రాయాలు తెలియజేయాలన్నారు.యుద్ధం వల్ల ప్రపంచశాంతి ఉండదని ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. ఇజ్రాయిల్ దేశానికి ఆయుధా ఆర్థిక సరఫరా చేస్తూ అండగా నిలిచిన అమెరికా ఆధిపత్యం ప్రపంచానికి కనబడుతున్న నరేంద్ర మోడీ నిస్సిగ్గుగా అమెరికా దేశానికి ట్రంప్ కు సపోర్టుగా ఉండడం బాధాకరమని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...

### ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు చదువునియోగం చేసుకోవాలి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19) మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున మున్సిపల్ పరిధిలో ని 11వ వార్డులో మున్సిపల్ నిధులు రూపాయలు 31.45 లక్షలతో చేపట్టిన అంతర్గత మురుగు కాలువలను ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 100 ప్రణాళికలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేంద్రియాలలో కంటి సమస్య ప్రధానమైందని, దానిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధి అభివృద్ధికి తాను నిరంతరం సహకరిస్తానని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యోగేష్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, వెంకట్రాంరెడ్డి, చంద్రమౌళి, అశోక్, గోపాల్ రెడ్డి, ప్రకాష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు కనుమరుగు అవుతున్న కళ్ళు మూసుకున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు

▶▶ పట్టపగలే కొత్త చెరువులో మట్టిని నింపి చెరువును పూడ్చేస్తున్నారు ▶▶ హైడ్రాలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అధికారులపై మండిపడుతున్న పర్యావరణవేత్తలు








గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 19)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ గ్రామంలోని సర్వేనెంబర్ 66 లో 4 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో కొత్తచెరువు కలదు. ఒకప్పుడు ఎంతో ఘన చరిత్ర ఉండేది. గతంలో ఈ చెరువు లోని నీటిని పంట పొలాలకు తాగునీటికి వినియోగించుకునే వాళ్లమని గ్రామస్తులు తెలిపారు.ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూముల విలువ కోట్లల్లో పెరగడంతో కొంతమంది దుర్బుద్ధితో 4 ఎకరాల 13 గుంటలు ఉండవలసిన చెరువు రెండు ఎకరాలకు పైనే కబ్జాకి కి గురయింది. అయినా సరిపోదు అన్నట్టుగా తాజాగా మిగిలిన చెరువులో చుట్టుపక్కల కాలనీ వాసులకు పార్కు స్థలం చేస్తామని వాకింగ్ స్ట్రీట్ చేస్తామని స్థానిక ప్రజలు మభ్యపెట్టి. కాస్తో కూస్తో మిగిలిన చెరువులో మట్టిదిబ్బలను పోసి కబ్జా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులకు ఈ విషయం తెలియక పోవడం విడ్డూరంగా ఉందని పర్యావరణ వేత్తలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కబ్జా కి గురవుతున్న చెరువు ఏదో మారుమూల ప్రాంతంలో ఉందనుకుంటే పప్పులో కాలు వేసినట్టే. నిత్యం పలు కాలనీలకు వెళ్లే ప్రధాన కూడలిలో నే ఉన్నప్పటికీ రెవెన్యూ ఇరిగేషన్ శాఖలకు . చెరువులో మట్టిదిబ్బలు పోసి పూడ్చి వేస్తున్న విషయం కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు?. కాంక్రీట్ జంగల్ గా చెరువులను కుంటలను మారుతుంటే వాటిని కాపాడవలసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా లేక తెలిసిన అక్రమార్కులకి సహకరిస్తున్నారా అని మండిపడ్డారు.ఇప్పటికైనా వీరి వ్యవహార శైలి మారకపోతే మానవజాతి మనుగడే ప్రశ్నార్ధకంగా మారే ముప్పు ప్రమాదం ఉందని హెచ్చరించారు. కొంతమంది ధన దాహానికి చెరువులు బలైపోతున్నాయని తెలిపారు.

# కడ్తాల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 19): కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో బాణాసంచా కాల్చి రాహుల్‌గాంధీ జన్మదిన కేక్ కట్‌చేసి సంబురాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు పార్టీ శ్రేణులంతా అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్‌బోర్డు సభ్యులు బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బీక్యా నాయక్, బీచ్యానాయక్, జహంగీర్ అలీ, సత్యం, రామకృష్ణ, జహంగీర్ బాబా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 19) : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత కాబోయే భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను గురువారం పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకుల, ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షులు మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు రాములు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు దశరథం, ఖలీం, ప్రసాద్, ఫరీద్, హరిలాల్, సురేష్, ధోని, శ్రీను, సురేష్ నాయక్, పరమేష్, కొండల్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 19) : ఆమనగల్లు పట్టణానికి చెందిన నారమోని మల్లేష్ యాదవ్ ఇటీవల వెల్దండ మండలం చెరుకూరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల దీన పరిస్థితిని తెలుసుకున్న పట్టణానికి చెందిన శ్రీ కృష్ణ యాదవ సంఘం పెద్దలు పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి సంఘం ఆధ్వర్యంలో రూ. 1,05,500 నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సంఘం ఆధ్వర్యంలో ఆదుకుంటామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు శ్రీ కృష్ణ యాదవ సంఘం నాయకులు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, సంఘం నాయకులు కృష్ణయ్య, నరసింహ, జెనిగల గిరి, అల్లాజి, శ్రీను, ఆనంద్, వెంకటేష్, నారాయణ, వెంకేటేష్,యాదయ్య సంగం నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం







**మొదటిపేజీ తరువాయి...** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.బేస్మెంట్ గాని గోడలు గాని శ్లాబ్గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ ఏడాది నాలుగు లక్షల యాభై వేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్లో 22 వేల 500 కోట్లను కేటాయించడం జరిగిందని, విడతల వారిగా రాష్ట్రంలోని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని ఆయన తెలిపారు. స్పీకర్ హోదాలో ఉండడంతో వికారాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 7000 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , మన నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగుంటే అందరికి ఒకేసారి ఇచ్చేవాళ్ళం. కానీ గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నట్లు సభాపతి తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలలో సన్న బియ్యంతో అన్నం తింటున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన గత 18 నెలల లోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే 25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు అందరు ఆర్ టి సి బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు.200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వారు రాష్ట్రంలో యాభై లక్షల పేదల కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరంటు సరఫరా అవుతున్నదని ఆయన తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రభుత్వ హాస్టళ్లలోని మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని ప్రభుత్వ ఉద్యోగులు పేదలకు సేవాభావంతో పనిచేయాలని సభాపతి సూచించారు. డ్యూటీ మైండెడ్ కాకుండా పేదల కష్టాలు తొలగించాలనే దృక్పథంతో ఎల్లప్పుడూ అందుబాటులో అధికారులు ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని ఆయన చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. నిన్నటి వరకు నాలుగు ఎకరాల వరకు రైతులకు అందాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయించామని సభాపతి తెలిపారు.వికారాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతగిరిని పర్యాటకంగా వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నదని, ఈ ప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు.ముందుగా తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి మన దుకాణం స్టాల్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తాండూరుకు పాకిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం...



**మొదటిపేజీ తరువాయి...** విచారణ కు హాజరు కానున్నట్లు చెప్పారు.గత శాసన సభ ఎన్నికల ముందు పోలీస్ లు పలువురి ఫోన్స్ ట్యాప్ చేశారు. అప్పట్లో అధికారంలో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యంగా అప్పటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫోన్ లు ట్యాపింగ్ చేయించినట్లు బాగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ పార్టీ లో ఏమి జరుగుతుందో తమకు పక్క సమాచారం వస్తుంది, ఎలాంటి టెన్షన్ పడొద్దు అంటూ అప్పట్లో రోహిత్ రెడ్డి తమ అనుచరులతో అనే వారు. అంతే గాక కొందరు రోహిత్ రెడ్డి తో సీక్రెట్ గా టాచ్ లో ఉండే వారు అని, అలాంటి వారే కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముఖ్య అమాచారాన్ని ఇచ్చే వారు అని ప్రచారం కూడా ఉంది. ఇందులో రెండు పార్టీ లకు చెందిన నేతలకు చుట్టాలు కావడంతో కొందరు డబుల్ గేమ్ ఆడినట్లు ప్రచారం సాగుతుంది. తాండూరు ప్రాంతంలో కొందరు రెండు పార్టీ లకు సై అంటూ ఎవరు గెలిచిన మా బందువే అంటూ అనడం అలవాటుగా చేసుకున్నారు. ఏదేమైనా ఐదు మంది ని ముందుగా విచారణ చేసి, మరి కొందరిని విచారణ కు పిలువనున్నట్లు తెలుస్తుంది సీక్రెట్ గా సాగె విచారణ, విచారణ తర్వాత నే అన్నీ బయటకు రానున్నాయి.

# చిల్లరగాళ్ళ కన్నా కేటీఆర్ మాటలు దారుణం

**మొదటిపేజీ తరువాయి...** ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా అరచినంత మాత్రాన అది ప్రజా వ్యతిరేఖత కాదనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రతిపక్ష పార్టీ నాయకులు దానిని జీర్ణించుకోలేక అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అధికారం ఉందికదా అని బీఆర్ఎస్ హయాంలో ఫోన్‌ట్యాపింగ్‌కు తెరలేపి ప్రతిపక్ష నాయకులతో పాటు తెలంగాణ ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూశారని మండి పడ్డారు. ఇది ఎంతమాత్రం ఆక్షేపించదగ్గ విషయం కాదన్నారు. పాలకులు దుర్మార్గపు చర్యలకు పాల్పడితే ప్రజలకు దిక్కెవరు ఉంటారని, ఇలాంటి పనులు చేసిన వారిని ఉరితీసినా పాపం లేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రొఫెసర్ కోదండరాం, రేవంత్ రెడ్డి, బండి సంజయ్, రఘునందన్ రావు వంటి వారి ఇండ్లలోనికి చొరబడి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షిస్తామని, ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందన్నారు. ప్రజలను ఆర్థికంగా సంపన్నులను చేసేందుకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 56 వేల మంది రైతులకు రైతు భరోసా కింద 38 వేల కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్అలీఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, బాల్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, లగ్గనూరు విశ్వం, జమృద్‌ఖాన్, అగ్గనూరి బస్వం, ఇబ్రాహిం, హర్ష, దంగు శ్రీనివాస్ యాదవ్, అందె మోహన్ తదితరులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 19): చౌదరిగూడ లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ ఎలిమినేటి సురేష్, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, ప్రధాన కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, బాబురావు గౌడ్, అనిల్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఐఆర్ఏ డయాగ్నస్టిక్ సెంటర్...

## మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్






మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 19 బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగచెర్లలో ఐఆర్ఏ దయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ నగరం దినదినాభివృద్ధి చెందుతున్నందున ప్రజలకు అన్ని రకాల పరీక్షలకు ఐఆర్ఏ దయాగ్నస్టిక్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజలకు సరైన పరీక్షలు నిర్వహించి ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, కొత్త చందర్ గౌడ్,శివ శంకర్,మహేష్, కొత్త గోపాల్,చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు

## మహేశ్వరం మండంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి : మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్





మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్19): ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా,వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయలం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు.అందకుముందు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు.కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా అందడంలేదని నాయకులు కెఎల్ఆర్‌తో విన్నావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.

అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు.

రైతు ప్రభుత్వంలో ఏ ఒక్క కర్షకుడికి అన్యాయం జరగదన్నారు.

విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్,వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి, నాయకులు బొక్క జంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, కాకీ ఈశ్వర్, ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, ఆవుల యాదయ్య,రాజు గొల్లూరి,రాజు నాయక్, శ్రీధర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

▶▶ తన ఇద్దరు కుమారులను ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి అందరికి ఆదర్శంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ▶▶ దళపతిగౌడ్ స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాల లో తమ చిన్నారులను చేర్పిస్తున్న గ్రామస్థులు ▶▶ ప్రజల్లో ప్రభుత్వబడుల పట్ల నమ్మకాన్ని పెంచిన దళపతిగౌడ్‌కు జడ్‌పిహెచ్ఎస్, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు గ్రామస్థుల అభినంధనలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 19): పేద, మధ్యతరగతివర్గాల తల్లిదండ్రుల ఇబ్బందులు గుర్తించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కార్పొరెట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఆధునిక సదుపాయాలు, వసతులు కల్పిస్తూ ఈ యేడాది నుండి ఆంగ్లమాధ్యమంలో నర్సరీ, ఎల్‌కెజి, యూకెజి విద్యను ప్రారంభించిందని మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతిగదులు, పాఠశాల ఆవరణ, ఆట స్థలం వంటి వసతుల మధ్య నాణ్యమైన విద్య లభిస్తుందని తన ఇద్దరు కుమారులు గాదెమోని ధీరజ్‌గౌడ్, గాదెమోని దీక్షిత్ గౌడ్‌లను గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా దళపతిగౌడ్ తన ఇద్దరు కుమారులను ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ లండం పర్వతాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన సంఘాల నాయకుల సమక్షంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించడంతో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గ్రామానికి చెందిన అనేకమంది తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకువచ్చారు. ఈ సందర్భంగా కరుడుగట్టిన కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్ ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగస్థులు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ వారు దళపతిగౌడ్‌ను ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ, ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, కృష్ణ , సుజాత, అనితా, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవేణి, యువజన సంఘాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, బొడ్డు శంకర్, సయ్యద్ సలీం, బావండ్లపల్లి కోటేష్, సయ్యద్ జాఫర్, శౌరెడ్డి , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 19): కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపి. రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని కాంగ్రెస్ నాయకులు ఆరాధన ఆనాధశ్రమంలో వారికి కావలిసిన నిత్యావసర సరుకులను అందజేసి అక్కడ ఉన్న పిల్లలతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యానిర్వాహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి అఖిల్‌తో పాటు నాయకులు శ్రవణ్, గణేష్, ఆకాశ్, ఆనాధశ్రమం నిర్వాహకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా డే ఘనంగా నిర్వహిద్దాం...



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 19): యోగా డే ని ఘనంగా నిర్వహిద్దామని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21వ తేదిన జరుగ బోయే ప్రపంచ యోగా దినోత్సవాన్ని మణికొండ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించేందుకు పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ తేదిన ఉదయం 7 గంటలకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో యోగాలో పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, నాయకులు బీరప్ప, నర్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, మాజీ వార్డు మెంబర్ రాజేశ్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్, యోగా మాస్టర్ ప్రదీప్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై స్పష్టత కరువు.!

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి ముత్యమయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 19) : రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకంపై స్పష్టత కరువైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి ముత్యమయ్య అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతుకు ఎకరానికి రెండు విడతల్లో రూ. 12 వేలు చొప్పున జమ చేస్తామని చెప్పి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందించలేకపోతుందని, భరోసా వస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్న రైతులకు నిరాశే మిగులుతోందని అన్నారు. రైతు భరోసా డబ్బులు పడకపోవడంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ఇలాంటి సమస్యల వలన రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇదే అదునుగా భావించి ప్రతి పక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి, సంబంధిత అధికారులు రైతు భరోసాపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

# విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

## –చేవెళ్లలో రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) : విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించే దిశగా చదవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. రాహుల్‌గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం 10వ తరగతిలో టాఫర్లుగా నిలిచిన 11మంది విద్యార్థులకు రూ.55వేలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవ చేయాలన్నారు. లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించి నియోజకవర్గానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పురన్‌దాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారి అగిరెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచ్‌లు దవాల్గారి గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండుయాదవ్, లక్ష్మారెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు జనార్దన్, మల్లేష్, అనిఫ్, నాయకులు కృష్ణారెడ్డి, పడాల ప్రభాకర్,నరేందర్,మహేష్‌గౌడ్, మాణిక్యం తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 19): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై వివిధ శాఖల అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. మూఢనమ్మకాలు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై అదేవిధంగా చట్టాలు అందరికీ సమానమనే విషయాన్ని అందరిలో అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా కఠోర దీక్షతో పనిచేయాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కదోవ పట్టకుండా శ్రద్ధగా పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు , రాజీవ్ యువ వికాస్ లలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్, రాంబాబు నాయక్ లకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మెమొంటోలు అందజేసి సత్కరించారు.ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొత్తగడి రెసిడెన్సీయల్ బాలికల పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సస్యాలున్నాయా అని ఆయన ఆరా తీశారు.వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించి భోజన సదుపాయాల పై ప్రిన్సిపాల్ సాయిలత, డీఎస్సీడిఓ కమలాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, డివిఎంసి సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద్ నాయక్, దస్తప్ప, ఎస్. రాజలింగం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి : కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల వినతి

**- పోటాపోటీగా కలెక్టర్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు - వానాకాల సాగుకు ఎదురుచూస్తున్న రైతులు**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 19):వానాకాలం ప్రారంభం కావడంతో మేడ్చల్ జిల్లాలోని రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో, రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ డీసీఎమ్మెస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, జిల్లా రైతు సమైక్య అధ్యక్షుడు ముద్ధం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని వేరువేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా రామిడి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, “మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆరు గ్రామీణ మండలాలు, ఐదు పట్టణ మండలాల్లో కలిపి సుమారుగా 49,727 మంది రైతులు వివిధ రకాల పంటల సాగు చేస్తున్నారు. వీరికి రూ.27.40 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఒక్క రైతు ఖాతాలోనూ నిధులు జమ కాలేదు. రైతులను గుర్తించని ప్రభుత్వం, తమను రైతులుగా గుర్తించకపోవడం విడ్డూరంగా ఉంది” అని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు సమైక్య అధ్యక్షుడు ముద్ధం సంజీవరెడ్డి మాట్లాడుతూ, “రైతులు వర్షాల నడుమా అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. కనీసం ఈ సమయంలో రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమైతే ఊరట లభించేది. అందుకే కలెక్టర్ కి వినతిపత్రం అందజేశాం” అని వివరించారు. అంతకు ముందు రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

రైతుబంధు%-%రైతు భరోసా పేర్లపై వైవిధ్యం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన ‘రైతుబంధు’ పథకాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ‘రైతు భరోసా’గా కొనసాగిస్తోంది. అయితే ఈరోజు కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రాల్లో బీఆర్ఎస్ నేతలు ‘రైతు భరోసా’ అనే పేరు వాడగా, కాంగ్రెస్ నేతలు మాత్రం పాత పేరు అయిన ‘రైతుబంధు’ను పేర్కొనడం ఆసక్తికరంగా మారింది.

కలెక్టర్‌ను కలిసిన ప్రతినిధులు:ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కీసర సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పూడూరు సొసైటీ చైర్మన్ సుధాకర్, డబిల్‌పూర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ చైర్మన్ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి చైర్మన్ కంఠం కృష్ణారెడ్డి, నాయకులు వంగా వెంకట్ రెడ్డి, రామిడి సంతోష్, చెర్లపల్లి బలవంత రెడ్డి, వివిధ మండలాల రైతు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య..- తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి..




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 19):ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని మండల తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కుల్కచర్ల మండల పరిధిలోని చేల్లాపూర్ గ్రామంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు , నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా

ముఖ్య అతిథులు మనోహర్ చక్రవర్తి మండల తాసిల్దార్ ,చేతుల మీద బహుమతులు మరియు టెస్ట్ బుక్కులు నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఖాజా, కోస్గి అమృతయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కొండ నీలయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కొండ అంజి, బిజెపి మండల ఉపాధ్యక్షులు కొండ గోపాల్, మాజీ వార్డ్ మెంబర్ రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్స్ అనిత,సప్న, కమల, శ్రీనివాస్,సాయిలు, రికార్డు అసిస్టెంట్ లక్ష్మయ్య, వీఆర్ఏ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య, స్కావెంజర్ బాలయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టర్‌కు ఘన స్వాగతం

**కలెక్టర్ మను చౌదరీని మర్యాదపూర్వకంగా కలిసిన వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ నేతలు**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్,19):మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరీకి కాంగ్రెస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేసింది. గురువారం మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జులు మందుముల పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మను చౌదరీతో నూతన పరిపాలనకు సంబంధించిన అంశాలు, జిల్లాలో అభివృద్ధి కార్యకలాపాలపై నేతలు సంభాషించినట్లు సమాచారం.

## ఘణపూర్ లోని ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 19) : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘణపూర్ వరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మేడ్చల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గురువారం తనిఖీ చేసి లబ్దిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్దిదారుల నుండి ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలని సూచించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు పోషకాహారం, పిల్ల హాజర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శుభప్రద్ పటేల్ నివాసానికి ఎస్ సి.ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 19):వికారాబాద్ ఆలంపల్లి లో బి.సి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ నివాసానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి. కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య మరియు సభ్యులు రాంబాబు నాయక్ , జిల్లా శంకర్ లు తేనీటి విందు స్వీకరించారు. వారిని శుభ ప్రద్ పటేల్ సన్మానం చేశారు . ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుధాంశ కిరణ్ పటేల్ ,సురేష్ గౌడ్,దేవదాస్ , కేదార్ నాథ్, శాంతి కుమార్, రుకుం,సిద్ధికి,తదితరులు పాల్గొనారు.

# దేశ భవిష్యత్‌కు దిక్సూచి చూపే నాయకుడు రాహుల్ గాంధీ

## మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19): దేశ భవిష్యత్‌కు దిక్సూచి చూపే నాయకుడు రాహుల్ గాంధీ అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకుని గురువారం కందుకూరు మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్యాగాల కుటుంబంలో పుట్టిన, కల్మషం లేకుండా పేద ప్రజల అభ్యున్నతికి పరిత పించే మనసున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. తాత, నానమ్మ, తండ్రి దేశ ప్రధానులుగా దేశానికి విశేషమైన సేవలు అందించారని గుర్తు చేశారు. దేశం అభివృద్ధికై ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసుకున్న గొప్ప కుటుంబమన్నారు. పేదరిక నిర్మూలన ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో, ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టాలో ముందు చూపు ఉన్న దార్శనికుడు అన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్ కుమార్, గుండ్ర సుధాకర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, వి.బాబు, బుక్క పాండురంగారెడ్డి, ఎగ్గిడి కృష్ణ, శేఖర్, చెవులపల్లి కృష్ణ, మోటి రమేష్, గాదె కుమార్, జగదీష్, నిరంజన్ శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, ప్రవీణ్, రాజేష్, ఎండి.ఖదీర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19) భారతదేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా అన్నారు. గురువారం రోజున రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అరుణోదయ యువజన సంఘ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రతిపక్ష హోదాలో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో దేశానికి రాహుల్ గాంధీ సేవలు చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, నాయకులు ప్రవీణ్ కుమార్, గోపాల్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, పాండురంగారెడ్డి, చంద్రమౌళి మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కల్లు తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 19): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన తోలు బీక్కయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి గురువారం స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా తామున్నామని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఏర్పుల బిక్కయ్య, తోలు తిరుపతయ్య, తోలు ప్రసాద్, తోలు యాదయ్య, నీలయ్య, తోలు బిక్కయ్య, సీత బిక్కయ్య, బి. కొండల్, బి. వెంకటయ్య, ఏర్పుల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు డైరీకి నాణ్యమైన పాలను అందించాలి

### – విజయడైరీ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్‌మురళి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 19): విజయడైరీకి రైతులు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన పాలను పోయాలని రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మోహన్‌మురళి సూచించారు. గురువారం కేశంపేట బిఎంసియు, పాల సేకరణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పాల సేకరణ కేంద్రంలో రైతుల నుంచి సేకరించిన పాలను ప్యాట్ తనిఖీ చేశారు. అనంతరం బిఎంసియులో ఉన్న వసతులు, పాలు నిల్వ ఉంచే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పాడి రైతులు డైరీకి అందించే పాలు నాణ్యమైనవిగా ఉండే విదంగా శ్రద్ధ చూపాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం డైరీ నిర్వాహకులు రైతులకు నిరంతరం సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంసియు అధ్యక్షుడు పిల్లి అమరేష్, డైరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో ఆకరి రోజు రెవెన్యూ సదస్సు కు మంచి స్పందన



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:19): మండల కేంద్రము లో బుదవారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని రైతుల దగ్గర కు అధికారులు వెళ్లి ప్రతి రైతు బాధలు అన్నీ కూడా గ్రామాలలో నిర్వ ఇంచే రైతు సదస్సు లో అక్కడికక్కడనే పరిష్కరించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సదస్సు లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏజస్ అలీ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ధరణి అనే పథకం తీసుకొచ్చి రైతులను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆయన తెలిపారు. మనరాష్ట్రంలో ధరణి నీ పాతాళ లోకంలో కలుపుతనని గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆ ధరణి నీ పాతాళ లోకంలో కలిపి ఈ రోజు భూ భారతి చట్టం తీసుకువచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ. శ్రీనివాస్ రెడ్డి. సినిమా సీనియర్ అసిస్టెంట్ సంతోష. రాజు. చెన్నయ్య. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన బి ఆంజనేయులు అనారోగ్య కారణాలవల్ల జల్ పల్లి 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ సహాయంతో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ.40 వేల చెక్కును బుధవారం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతులు మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మస్నా రవికుమార్, కె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అర్జున్ రావు జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 19) : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అర్జున్ రావుజన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు , కార్యకర్తలకు, నాయకులకు పంచి పెట్టారు. అదేవిధంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో నాయకులు కమటం వెంకటయ్య ,పంతు నాయక్, శ్రీను నాయక్ వెంకటేష్ ,వెంకటయ్య పరమేష్, కేశవులు, శ్రీనివాస్ శేఖర్ ,శంకరయ్య ,రైజల్ ,శేఖర్ రంగయ్య ,వెంకటయ్య ,సత్యం లక్ష్మణ్, శంకర్ ,పాండు నాయక్ ,యాదయ్య, గణేష్ యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 19): విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ముందుండాలని నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మణికొండ మున్సిపల్‌లోని ప్రాథమిక పాఠశాలలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె. రామక్రిష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయక్, నాయకులు బీరప్ప, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, మాజీ వార్డు మెంబర్ రాజేశ్, నాయకులు శ్రవణ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జూన్ 19): లోకసభ ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో గురువారం మండంలోని సుభాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, కాంగ్రెస్ నాయకులు బొల్లు కుమార్, తిరుపతి రెడ్డి, రావుఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్, ఏర్పుల శ్రీశైలం, నర్రా శేఖర్, నాగేందర్ నాయక్, రవి నాయక్ భాస్కర్ నాయక్, రవీందర్ నాయక్, రాజు నాయక్, గుత్తి శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొలను శంకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జూన్ 19): సీనియర్ భారతీయ జనతా పార్టీ కోలన్ శంకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు వివిధ పార్టీలకు అతీతంగా అభిమానులు ప్రజలు శ్రేయోభిలాషులు శాలవాలతో, బొక్కే లతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, నూతన అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, ఇందిరావత్ రవి నాయక్, కరుణానిధి, భీమ్రాజ్, హరినాథ్ రెడ్డి, గాజుల మధు, బిజెపి శ్రేణులు అభిమానులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గజమాలతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొలన్ మాట్లాడుతూ... నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులోనే సమస్యలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 19): భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామం, వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్త పల్లి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా వివరాలుఅడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల లో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా?డి ఎస్ పెండ్డింగ్ ఉందా, మీ సేవలో దరకాస్తు చేశారా , వెరిఫై చేసారా, మీకు ఏ సమస్యలు ఉన్న రైతు సదస్సు లో దరకాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో తప్పని సరిగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు. రైతు సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే రైతులతో సామరస్యంగా వ్యవహరిస్తూ వారి యొక్క సమస్యలను పూర్తిగా విని దరకస్తులను స్వీకరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, రెవెన్యూ డివిజినల్ అధికారి వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు బిఏఎస్ స్కూళ్లలో 35 సీట్లు

**జూన్ 27 వరకు దరఖాస్తుల అవకాశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 19):2025%-%26 విద్య సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో గిరిజన బాలబాలికల ప్రవేశార్థం మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాకు 35 సీట్లు మంజూరు చేసినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. ఇందులో 3వ తరగతికి 17 సీట్లు, 5వ తరగతికి 9 సీట్లు, 8వ తరగతికి 9 సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. లంబాడ, ఏరుకుల, ఇతర గిరిజన ఉపకులాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు జూన్ 17 నుంచి జూన్ 27, 2025 సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి.

దరఖాస్తు ఫారములు ఉచితంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, ఎస్%-%30, సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, అంతాయపల్లి గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో అందుబాటులో ఉంటాయి.దరఖాస్తుతో పాటు కులము ధ్రువీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికేట్, ఆధార్, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, తాజా రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జత చేయాల్సి ఉంటుంది. జూన్ 27 అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు. మరిన్ని వివరాలకు 99591 59629 నంబరులో సంప్రదించవచ్చు.

# వికలాంగుల సహాయ ఉపకరణముల పంపిణీ కై ఆన్ లైన్ దరఖాస్తు గడువు పొడిగింపు

★ **అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 19): వికలాంగుల సహాయ ఉపకరణముల పంపిణీ కై ఆన్ లైన్ దరఖాస్తు గడువు పొడిగింపుఅర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవ త్సరానికి పరికరాలు, లర్నింగ్ మెటీరియల్, ఎంఆర్సీ చప్పల్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శారీరక దివ్యాంగులు, అంధులకు, బధిరులకు, మానసిక దివ్యాంగు లకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్, వీల్ చైర్, ల్యాప్టాప్స్, ట్యాబ్స్, 4జీ స్మార్ట్ఫోన్స్, ట్రైసైకిల్స్, క్యాలిపర్స్, ఆర్టిఫిషల్ లింబ్స్, క్రచెస్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్, బ్రెయిలీ బుక్స్, బ్రెయిలీ కిట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్, ఎంఆర్సీ చప్పల్స్ ఉచితంగా పంపిణీ చేసేందుకు నిర్ణయించిందన్నారు. తేదీ ; 18.06.2025 నుండి తేదీ ; 27.06-2025 వరకు ఆన్ లైన్ దరఖాస్తు గడువు పొడగించారు. జ్టిఇట:://జొఛ రుఖుట.ఛిజజ.జొౖ.జీ// వెబ్ సైటు లో అన్ని ధ్రువపత్రాలతో ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి నియమ నిబంధనల మేరకు అర్హత గల దివ్యాంగులను ఎంపిక చేస్తారన్నారు. అర్హతలు, నిబంధనల వెబ్సైట్ను సందర్శించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ శాఖాధికారి కార్యాలయానికి సంప్రదించాలని తెలిపారు. ఆన్లైన్‌లో ధరఖాస్తూ చివరి తేదీ: 27.06.2025 లోపు చేసుకోవాలన్నారు.



# యువతకు ఆదర్శం రాహుల్ గాంధీ

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 19) : ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ యువతకు ఆదర్శమని యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు అన్నారు. గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ బర్త్ డే కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక గాంధీనగర్‌లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆశాజ్యోతి, నిరంతర శ్రామికుడిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, కొడంగల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు జి.రాము, భాస్కర్, అశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ నుండి రాహుల్ గాంధీ వరకు దేశ ప్రజల కోసం కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప చరిత్ర

**- టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్**





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 19) : ఇందిరా గాంధీ నుండి రాహుల్ గాంధీ వరకు వారి కుటుంబాన్ని దేశ ప్రజల కోసం అంకితమిచ్చారని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ గొప్ప నాయకుడని ఆయనను ఈ దేశ ప్రధానిగా చూడాలని యువత ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బలరాం, నాయకులు వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి పెసరకొండ శ్రీధర్, నాయకులు రమేష్, జాఫర్ హుస్సేన్, వినయ్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 19):చౌదరిగూడ లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపాపుల వినోద్ కుమార్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ ఎలిమినేటి సురేష్, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, ప్రధాన కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్, ఆ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, బాబురావు గౌడ్, అనిల్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

కీసర, మేజర్ న్యూస్, (జూన్ 19):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా (ఐఏఎస్) గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆమె ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.అలాగే అహ్మద్‌గూడ 4వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల మరియు వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాల భవనం పరిస్థితి, విద్యా వసతులు, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ పరిశీలనలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి, డీఈఈ బాలమురళి, డీఈఈ భగవంత్ రావు, చీర్యాల పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్ పాల్గొన్నారు.



# నేనున్నాను ధైర్యంగా ఉండండి

## క్యాబా కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భరోసా







జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):జల్ పల్లి మున్సిపాలిటీ క్యాబా కాలనీలో నివసిస్తున్న ప్రజలు ధైర్యంగా ఉండాలని, మీకు అండగా నేనున్నానని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. జల్ పల్లి మున్సిపాలిటీ క్యాబా కాలనీలో గత పది సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజల ఇళ్లను కూల్చేస్తామని మండల రెవెన్యూ అధికారులు ఇళ్లకు మార్కులు వేసి, నోటీసులు ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించి గురువారం మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి క్యాబా కాలనీలో పర్యటించి, అక్కడి ప్రజల సమస్యలపై సమీక్షించి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. క్యాబా కాలనీలో ఉండే నివాసితులు గత పది ఏళ్ల నుంచి ఇక్కడ నివాసం ఉంటున్నారని అన్నారు. ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు ప్రభుత్వానికి ఇంటి పన్నులు చెల్లిస్తూ, ప్రభుత్వ అనుమతితోనే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టుకొని నిర్మించుకున్న ఇల్లు వీరికి జీవనాధారంగా మారాయని, అక్రమంగా భూమిని ఆక్రమించలేదని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని జీవితం గడిపే పేద ప్రజల ఇల్లు కూల్చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు నరకం చూపిస్తున్నారని, కూల్చివేతల భయంతో క్యాబా కాలనీలో నివసించే సామాన్య ప్రజలు గుండెపోటు చావులకు, ఆత్మహత్యలకు గురవుతారని, ప్రభుత్వం పేదల ఇల్లు కూల్చే ప్రక్రియ మానుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మార్వోతో నేరుగా ఫోన్ లో మాట్లాడి, కాలనీ వాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడినుండి జల్ పల్లి మున్సిపాలిటీ 28వ డివిజన్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, షర్ఫుద్దీన్ హమేద్, పల్లపు శంకర్,యంజాల అర్జున్, సయ్యద్ బదర్, సయ్యద్ హుస్సేనీ, షేక్ మొహమ్మద్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, సలీం, ఆరిఫ్ అలీ, అలీ మన్సూరి, మాక్దూమ్ పటేల్, మేరాజ్ ఖాన్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్యాబా కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీ మియా అవగాహన ర్యాలీ

## ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ




వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 19): వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సికిల్ సెల్ ఎనీ మియా అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనా కార్యక్రమం 2023 సంవత్సరంలో ప్రధానమంత్రిచే ప్రారంభించబడిందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి సాధారణంగా గిరిజన జనాభాలో అధికంగా కనిపిస్తుందన్నారు. ఈ వ్యాధిని 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించబడిందన్నారు. ప్రస్తుతం దేశంలోని 17 హై ఫోకస్ రాష్ట్రాలలోని 278 జిల్లాలలో ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అంటే సాధారణంగా రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రంగా మధ్యలో నొక్కబడినట్లుగా ఉంటాయన్నారు. కానీ సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిలో ఎర్ర రక్త కణాలు కొడవలి లేదా చంద్రవంక ఆకారంలో ఉంటాయన్నారు. సాధారణంగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 90 నుండి 120 రోజులు కానీ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన వారిలో ఎర్ర రక్త కణాల జీవితకాలం 10 నుండి 20 రోజులు కాబట్టి వీరు రక్తహీనతకు గురి అవుతారని తెలిపారు. కావున సికిల్ సెల్ ఎనీమియా కలిగిన వారిని గుర్తించి తగు చికిత్స చేసినట్లయితే సికిల్ సెల్ ఎనీమియా వలన కలిగే అనర్థాలను తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా పరిధిలోని చెంచు మరియు ఆదివాసి ప్రజలలో ఈ వ్యాధి గురించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో వికారాబాద్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రామచంద్రయ్య మరియు వివిధ విభాగాల హెచ్ ఓ డి లు, జన్ మన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ రోహిత్, డిప్యూటీ డెమో వి శ్రీనివాసులు, మహేష్ కుమార్ మరియు జిజిహెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి రాహుల్‌గాంధీ

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 19): దే శానికే దిక్సూచిలాంటి వ్యక్తి రాహుల్‌గాంధీ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులతో కలసి ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు. ముందుగా కే క్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కులం, మతం పేరుతో చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న రాజకీయ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. దేశాన్ని పాలించే విచ్ఛిన్నకర శక్తుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అందరినీ ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర చేపట్టి రాహుల్‌గాంధీ వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు భవిష్యత్‌లో రాహుల్‌గాంధీ వంటి నాయకుడి అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంకోసం రాహుల్‌గాంధీ కుటుంబం ఎంతో త్యాగం చేసిందని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీని దేశ ప్రదానిగా చూడాలని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారన్నారు. వచ్చే పారర్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, బాల్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, లగ్గనూరు విశ్వం, జమృద్‌ఖాన్, అగ్గనూరి బస్వం, ఇబ్రాహిం, హర్ష, దంగు శ్రీనివాస్ యాదవ్, అందె మోహన్, శ్రీశైలం గౌడ్, పురుషోత్తం రెడ్డి, మురళీమోహన్ (అప్పి), కొమ్ము కృష్ణ, ఆంజనేయులు, బాదేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, మసూద్ ఖాన్, ఖాదర్‌గోరి, రాజేశ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, మల్లేష్, వెంకట్ రెడ్డి, నల్లమోని శ్రీధర్, ఖదీర్, రవీందర్ రెడ్డి, గోపాల్ నాయక్, కొత్తపేట ఉస్మాన్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు..

## ఫిర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వరరావు





మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జూన్ 19): అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని పీర్జాదిగూడ నగర కమీషనర్ త్రిలేశ్వర రావు అన్నారు. ఈ మేరకు గురువారం పీర్జాదిగూడ నగర పరిధిలోని 13వ డివిజన్ లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రక్కన అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా మూడవ అంతస్తు నిర్మాణం చేపడుతున్నరన్నా సమాచారంతో నగర కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర్ రావు ఆదేశాలతో టిపిఎస్ జే ప్రశాంతి తమ సిబ్బందితో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. అనంతరం వారు మాట్లాడుతు అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. నిర్మాణదారులు తప్పనిసరిగా నిర్మాణ అనుమతులు పొద్ది దర్జాగా వారి పనులు చేసుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని రకాల అనుమతులు తీసుకొని కార్పొరేషన్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు

# సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలకు సహకరించండి

## కుత్బుల్లాపూర్‌లో జూన్ చివరిలో మహాసభలు - జయప్రదం చేయాలని ఉమా మహేష్ పిలుపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జూన్ 19):భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ గురువారం పిలుపునిచ్చారు. పార్టీ నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు మహాసభలు నిర్వహిస్తామనీ, గత మూడు సంవత్సరాల కార్యకలాపాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల ఈసీఐఎల్‌లో జరిగిన జిల్లా మహాసభల్లో నూతనంగా 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికై, తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు చెప్పారు. మేడ్చల్ జిల్లాలో ఉన్నత విద్యకు గల లోపాన్ని ప్రస్తావిస్తూ, "15 మండలాలున్నా కేవలం నాలుగు డిగ్రీ కళాశాలలు ఉండటం జిల్లాకు తలవంచే విషయం. ప్రతి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం సిపిఐ ఉద్యమిస్తుంది" అని వెల్లడించారు.

విద్య, వైద్యం పేదలకు భారంగా మారింది

ప్రజలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని విద్య, వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని ఉమా మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ రంగ వ్యవస్థ బలహీనపడిపోవడం వల్ల మధ్యతరగతి, పేదలు నానా తంటాలు పడుతున్నారు. మంత్రి, అధికారులు కార్పొరేట్ ఆసుపత్రులు, కళాశాలల ప్రారంభాలకు హాజరవడం ప్రజలకు ప్రభుత్వ రంగం మీద నమ్మకం తగ్గించేలా ఉంది" అని విమర్శించారు.



స్థానికులకే 75% ఉద్యోగాలు

మేడ్చల్ జిల్లా పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని పేర్కొన్న ఆయన, ఇతర రాష్ట్రాల కార్మికులను తక్కువ జీతాలకు బానిసలుగా పనిచేయిస్తున్న యాజమాన్యాలను ఎదుర్కొనేందుకు సిపిఐ ఉద్యమం చేస్తుందని వెల్లడించారు. "స్థానిక నిరుద్యోగ యువతకు కనీసం 75% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలి" అని డిమాండ్ చేశారు.

పేదల కోసం భూ పోరాటం

బీఆర్ఎస్ పాలనలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని, కొత్త ప్రభుత్వం వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్న ప్రజల్లో ఆశలు ఏర్పడ్డా%ౌ% అసలు స్థితి మరింత దిగజారిందని తెలిపారు. "పెద్దల కోసం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉచితంగా కేటాయించాలి. లేని పక్షంలో సిపిఐ మరోసారి భూ పోరాటాన్ని ప్రారంభిస్తుంది" అన్నారు. మహాసభల విజయానికి సహకరించండి ఈ నెలాఖరులో కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో జరగనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని, ఈ మహాసభల్లో భవిష్యత్తు కార్యక్రమాలు చర్చించబడతాయని ఉమా మహేష్ తెలిపారు. "ప్రతి కార్యకర్త, ప్రజా సంఘాలు ఈ మహాసభల విజయానికి సహకరించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, సత్యప్రసాద్, వి. శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సల్మాన్ బిగ్, రాములు గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

# రైతు భరోసా కింద రైతులకు రూ.3.18 కోట్లు జమ

-జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి చంద్రకళ

-మేడ్చల్ జిల్లాలో 4,624 మంది రైతులకు లబ్ధి

- వానాకాలం సీజన్‌కు ముందే సాయంతో హర్షం



మేడ్చల్ జిల్లా,ప్రతినిధి, మేజర్ న్యూస్(జూన్,19):రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక అండగా నిలుస్తున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయాధికారిణి చంద్రకళ తెలిపారు. గురువారం జరిగిన తాజా విడతలో జిల్లాలోని 4,624 మంది రైతుల ఖాతాల్లో రూ. 3.18 కోట్లు జమ చేసినట్టు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. విడతల వారీగా ఈ నిధులు రైతుల ఖాతాల్లోకి చేరుతాయని పేర్కొంటూ, "పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా రైతు భరోసా ఎంతగానో ఉపయుక్తంగా ఉంది" అని ఆమె వివరించారు.

# వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోడీ పనితీరు ఆదర్శనీయం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 19):వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్న తీరు ప్రపంచానికే ఆదర్శనీయమని ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. 11 సంవత్సరాల నరేంద్ర మోదీ సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా నీతి, నిజాయితీ, నిష్కలంకమైన ప్రభుత్వాన్ని దేశ ప్రజలకు అందిస్తున్నారని అన్నారు.

60 ఏళ్లలో చేయలేని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11 ఏళ్లలో చేసి చూపిన ఘనత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి దక్కింది అన్నారు.

తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని అణిచివేయడంతో పాటు దేశ భద్రత, సమగ్రతను కాపాడటంలో రాజీలేని విధానంతో ప్రజల మన్ననలు పొందారని, ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ను భారత్లో అంతర్భాగమని ప్రపంచానికి చాటి చెప్పిందని,

సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదులను మట్టుబెట్టి, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, పాకిస్థాను చావుదెబ్బ తీసిన ఘనత నరేంద్ర మోడి ప్రభుత్వానిదే అన్నారు.

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మొదటి స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోది లక్ష్యమని,

దేశాభివృద్ధి రక్షణ రంగం బలోపేతం విషయంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు.

అనంతరం కార్యక్రమంలో భాగంగా లి"మా" కె నామ్ పే ఏక్ "పేడ్" పిలుపుమేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ఉపాధ్యక్షులు పోలుగురం మహేందర్, పాడిగం వీరేశం, బిజెపి ప్రధాన కార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, సీనియర్ నాయకులు పల్లె మధు, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, అనిల్ గౌడ్, శ్రీనివాస రావు, కట్ట మధుసూదన్, సురేంద్ర, పల్లె ఆంజనేయులు, కిరణ్, మహిళా మోర్చ మాధవి, కవిత బూత్ అధ్యక్షులు మమతా శర్మ, పుష్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గం ఎన్నిక..



అధ్యక్షుడు అశోక్ కుమార్



ఉపాధ్యక్షుడు m. శివ



జనరల్ సెక్రటరీ కడెం పల్లి రాఘవేందర్ గౌడ్



జిల్లా కో ఆర్డినేటర్ హరీశ్వర్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 19):గ్రామ పంచాయతీకార్యదర్శుల మండల కార్యవర్గాన్ని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎన్నుకున్నారు. ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ నేతృత్వంలో నూతన మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా అశోక్ కుమార్, జనరల్ సెక్రెటరీ: కడంపల్లి రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శివ, ట్రెజరీ శైలజ రెడ్డి, సలహాదారులు భాస్కర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి ,జహంగీర్, అర్షద్, జిల్లా కోఆర్డినేటర్ హరీశ్వర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ శంకర్ రెడ్డి, ఉమెన్ వింగ్ మైమున బేగం, ఎల్లమ్మ, ఆర్గనైజేషన్ సెక్రటరీస్ దేవ్ సింగ్, అయూబ్ , విజయలక్ష్మి, కవిత, సోషల్ మీడియా సెక్రటరీ సంతోష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ.... మండల పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డయేరియా నివారణకు ముందడుగు - నారాపల్లిలో 'స్టాప్ డయేరియా' కార్యక్రమానికి శ్రీకారం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 19):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో డయేరియా నివారణకు ప్రభుత్వం చొరవ చూపుతోంది. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశం మేరకు 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్‌కు నారాపల్లిలో శుభారంభం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారిణి డా. సీ. ఉమా గౌరి నారాపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. "ప్రతి పౌరుడి ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత. ఈ దిశగా మేము కట్టుబాటుతో ముందడుగు వేస్తున్నాం," అని ఆమె తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సమీక్ష %-% సమగ్ర చర్యలు

జిల్లాలో అంతర్‌శాఖల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆరెస్ ప్యాకెట్లు, జింక్ మాత్రల సరఫరా అంచనా వేసి అవసరమైన ప్రాంతాల్లో పంపిణీ చేపట్టారు. డయేరియా నియంత్రణలో భాగంగా చెత్త వ్యవస్థాపన, శుద్ధమైన నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల ద్వారా అవగాహన %-% ఆరోగ్య శీలాల పాఠాలుచిన్నారుల్లో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించేందుకు పీర్ టు పీర్ లెర్నింగ్ సెషన్లు నిర్వహించారు. విద్యార్థుల ద్వారా చేతులు కడుక్కోవడం, శుభ్రత పాఠాలను పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లకు విద్యార్థులను తీసుకెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించారు. అంతర్భాగ సార్వత్రిక భాగస్వామ్యం అవసరం"డయేరియా వంటి వ్యాధులపై నియంత్రణకు ప్రభుత్వ శాఖల సమన్వయం, కమ్యూనిటీ భాగస్వామ్యం, విద్యా సంస్థల భాగస్వామ్యం అత్యంత అవసరం," అని డా. సి. ఉమా గౌరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సత్యవతి, జిల్లా టీకాల అధికారి మరియు క్యాంపెయిన్ నోడల్ అధికారి డా. కౌశిక్, నారపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా. శోభనా, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవు

## మాడ్గుల, కలకొండలో విత్తనాలు, ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఏఓ అరుణకుమారి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 19): రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించేవారిపై ప్రభుత్వం పిడి యాక్ట్‌ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడుతున్నట్లు మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తెలిపారు. వానాకాలం పంటల సాగు ఆరంభమైన ప్రస్తుత తరుణంలో రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించకుండ పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు బుధ, గురువారాల్లో మాడ్గుల మండల కేంద్రంలోని ఆగ్రో రైతుసేవా కేంద్రం, మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో మమత ట్రేడర్స్, హనుమాన్ ట్రేడర్స్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్ అండ్ పెస్టిసైడ్ డీలర్ షాపులను అదేవిధంగా గురువారం మాడ్గుల మండల కేంద్రంలోని శ్రీరామ ట్రేడర్స్, మనగ్రోమోర్ సెంటర్, కలకొండలోని లక్ష్మినర్సింహ్మ ట్రేడర్స్, శ్రీరామ ట్రేడర్స్‌లను ఏఓ అరుణకుమారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైతులకు అమ్ముతున్న విత్తనాలకు సంబంధించిన ఇన్వాయిస్‌లు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా డీలర్లు విక్రయించిన బిల్లులపై రైతుల సంతకాలను పరిశీలించి విత్తనాలు ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఏఓ అరుణకుమారి రెండురోజులుగా నిర్వహించిన తనిఖీల సమయంలో ఆధీకృత డీలర్లు సత్యంయాదవ్, జెల్ల యాదయ్య, కేశమోని యాదయ్య, జహంగీర్, వెంకటయ్య, రమేష్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 20న టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమం

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) : ఈనెల 20న చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఆలూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమం ఉంటుందని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో నాగేంద్రబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో బీపీ, షూగర్ తదితర పరీక్షలు నిర్వహించచడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నాణ్యతలేని ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

### –మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) : నాణ్యతలేని ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ హెచ్చరించారు. మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి విత్తన నిల్వలు, పురుగు మందుల నిల్వలు, బిల్లు బుక్‌లు, స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫర్టిలైజర్ దుకాణాదారులు నకిలీ విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల్లో ఉన్న స్టాక్‌లను రికార్డుల్లో పొందుపర్చాలని సూచించారు. బిల్లులు లేకుండా వ్యాపారులు స్టాక్‌లను తీసుకోవద్దన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని సూచించారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు బ్యాగ్‌లు నోట్ పుస్తకాలు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19) మండలంలోని చిప్పలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో దాత అంబటి చెన్నయ్య సహకారంతో విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్‌లు, పెన్నులు, పెన్సిల్‌లను ఏఏపీసీ చైర్మన్ రజిత, ప్రాధానోపాధ్యాయులు రామ్‌దాస్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ లలితకుమార్ లతో కలిసి అందజేశారు. సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో జంగయ్య, రాజు, శ్రీను, రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, పుష్పలత, సుధ, అంగన్‌వాడీ టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై నుండి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయాలకు గురైన శ్రీనునాయక్



కల్వర్టుపై మట్టి కుంగడంతో రహదారి మధ్యలో ఏర్పడ్డ గోతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 19): మాడ్గుల మండల కేంద్రం నుండి కలకొండ బిటి రహదారిలో గజ్జలబండ సమీపంలో కెఎల్ఐ కాలువపై నిర్మించిన కల్వర్టు మట్టి కుంగి ఏర్పడ్డ గోతుల మూలంగా గురువారం కలకొండ గ్రామపంచాయతి గోప్యనాయక్ తాండకు చెందిన రాత్లావత్ శ్రీనునాయక్ బైక్‌పై నుండి కిందపడి తీవ్రగాయాలకు గురైనట్లు స్థానికులు తెలిపారు. మాడ్గుల– కలకొండ రహదారిలో కెఎల్ఐ కాలువపై నిర్మించిన కల్వర్టు మట్టి కుంగి పూర్తిగా గోతులు ఏర్పడినప్పటికి సంబంధితశాఖల అధికారులు పట్టించుకోకపోవడం మూలంగానే శ్రీనునాయక్ ప్రమాదానికి గురై కిందపడడంతో తలకు, ముఖానికి తీవ గాయాలైనట్లు కలకొండ గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రమాదంలో గాయపడ్డ శ్రీనునాయక్‌ను చికిత్స నిమిత్తం పోలీసులు 108 అంబులెన్స్‌లో మాల్‌కు తరలించగా పరిస్థితి విషమంగా వుండడంతో హైద్రాబాద్‌కు తరలించినట్లు వారు వివరించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల పురపాలక సంఘం ఏర్పడి 6నెలలు అవుతున్న కార్మికులకు కనీస గుర్తింపు కార్డు ఇవ్వలేదన్నారు. జీవో నెం.60ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ.16,600 వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ప్రభుదాస్, పట్టణ కార్యదర్శి నరేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తాగిరి, జనార్దన్, నర్సింహ్మా, రఫీ, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఆస్తి కోసం కన్నతండ్రిని చంపిన కసాయి కొడుకుకు రిమాండ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 19): ఆస్తి కోసం కన్నతండ్రినే కడతేర్చిన కసాయి కొడుకుకు రిమాండ్‌కు తరలించారు. సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం పులిమామిడి గ్రామానికి చెందిన పస్పుల జంగయ్య (65) ను కన్న కొడుకు శేఖర్ 20 గుంటల భూమి అమ్మి ఇల్లు నిర్మాణం చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేసి తండ్రి ససేమిరా అనడంతో తండ్రిపై కక్ష్యపెంచుకున్న కొడుకు 18 తేది బుధవారం తెల్లవారు జామున స్లాబ్ కిందపడకున్న తండ్రిని బండ రాయితో మోది దారుణంగా హత్య చేశాడు. నిందుతుని భార్య ఫిర్యాదు మేరకు అదుపులో తీసుకుని విచారించగా నిజం ఒప్పుకున్నాడని తెలిపారు. గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి మహేశ్వరం కోర్టులో హాజరు పరిచి తదుపరి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే నిరుపేదల సొంతింటి కల సాకారం

### కాంగ్రెస్ పార్టీ నోముల గ్రామ ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 19) : పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరుతోందని ఆ పార్టీ నోముల గ్రామ ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నోముల గ్రామంలో ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గృహ నిర్మాణ ధృవీకరణ పత్రాలు అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఏ ఒక్క పేదవానికి ఇంటిని మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల హామీలకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలు ప్రజలకు చేరవేసిందన్నారు. అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పూజారి శ్రీపాద్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) : చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్, గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త, పూజారి శ్రీపాద్ నోట్ పుస్తకాలు పంపణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల చదువులకు చేయూతనందించేందుకు దాతలు ముందుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదివి ఉన్నత స్థాయి ఎదగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కళలను నిజం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ :టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 19) : కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవం వేడుకలను గురువారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా శివకుమార్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ అని నియంతృత్వాన్ని నిలదీస్తూ బిజెపి పాలనలోని లోటుపాట్లను అడుగడుగున ప్రశ్నిస్తూ నిజాయితీతో నిస్వార్థంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజా నాయకుడన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్,దుగ్గని శ్యామల,గుండా శ్రీశైలం, లోహిత్ రెడ్డి, ఎరుకలి రవి,జనార్దన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పారిశుద్ధ్య సిబ్బందికి అందచేత

## నగరపాలక సంస్థ మీర్ పేట్ ప్రజలకు వివిధ కార్యక్రమాలపై అవగాహన







బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 19): మీర్ పేట్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ చేతుల మీదగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జూన్ 19వ తేదీ గురువారం రోజున నగరపాలక సంస్థ మీర్ పేట్ లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమస్తే ప్రాజెక్టు ( నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శాంక్షన్ ఎకో సిస్టం) ద్వారా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్లు ఈశ్రాము కార్డుల జారీ పిపిఈ కిడ్స్ శానిటేషన్ యంత్రాల కొనుగోలు సబ్సిడీ లోన్స్ గురించి స్వచ్ఛ ఆటో డ్రైవర్..కం..ఓనర్ వారి హెల్పర్లకు ర్యాక్, పిక్కర్స్ స్క్రాబ్, షాపు డీలర్స్ పారిశుద్ధ్య సిబ్బందికి వాటిపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్లు పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన వారి యొక్క వివరాలను నమోదు చేయుటకు ఆధార్ ఈకేవైసి, బ్యాంకు జీరో ఖాతాల ప్రొఫైల్ ఇన్ శిబిరమును నమస్తే ప్రోగ్రామ్ ద్వారా ప్రొఫైల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్ మేనేజర్ చంద్రప్రకాష్, రెవెన్యూ అధికారి డి చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, బ్యాంకు అధికారులు నమస్తే ప్రోగ్రామ్ స్టేట్ కోఆర్డినేటర్ యోగేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిన్ని కృష్ణ,నవజీవన్ రిసోర్స్ ఆర్గనైజేషన్ సభ్యులు ఎం నరసింహ, జూనియర్ అసిస్టెంట్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ కె లక్ష్మయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాము, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ గురించి బడి పిల్లలకు అవగాహన కల్పించుటా...

★ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా, మిశ్రమ ఆస్తులు గుర్తుంచాలి

★బి ఎం సి ప్రజలకు అవగాహన బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 19): ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లలకు ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం వంద రోజుల ప్రణాళికలో భాగంగా 19వ తేదీ గురువారం నాడు బడంగ్ పేట్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పి సరస్వతి ఆధ్వర్యంలో 18 వ కార్యకలాపాలలో భాగంగా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ప్రతి ఇంటి వారు స్వేచ్ఛ ఆటోకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కలిగించారు. వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు జవాన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మైక్ ప్రకటన ప్లాస్టిక్ గురించి అవగాహన, పాఠశాలల్లోనూ ప్లాస్టిక్ గురించి బడి పిల్లలకు అవగాహన కల్పించడం వీధి కూరగాయల మార్కెట్లో ఇరువైపులా రోడ్డుకు గాని ఇరుకుగా ఉన్న వారికి అనువైన స్థలం కేటాయించడం చేయాలని సూచించారు. వ్యతిరేకల సాధారణ ఆసక్తి గల కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు గురించి వివరించాలినీ అన్నారు. ప్రతి కాలనీలలో భవనాల సర్వే ఇంటింటికి వెళ్లి కొలతలు తీసుకొని పన్నులు విధించాలీ, ఇంటి పన్ను వసూలు చేయడంలో అలసత్వం వహించరాదని తెలిపారు. ప్రతి నెలలో ఐదు శాతం వసూలు జరగాలని ట్రేడ్ లైసెన్సులు లేకుండా వాణిజ్య, మిశ్రమం ఆస్తులు, నీటిమట్టాలలో క్లోరినేషన్ పరీక్ష ఎనిమల్ బర్త్ కంట్రోల్ ప్రచారాలు (ఏ బి సి ) సూచించారు. వారికి గ్రౌండింగ్ చేయించాలని సరస్వతి వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని బడంగ్ పేట్ కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, డి ఏ వెంకన్న, వంకాయల యాదగిరి, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఎం ఈ పి ఎం ఏ శంకర్, మౌనిక, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు ఎస్ఎస్సి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో అభివృద్ధి పనులకు ఊపు

## 100 రోజుల భాగంగా మొక్కనాటింపు - మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రోత్సాహం








కీసర, మేజర్ న్యూస్ (జూన్,19):తెలంగాణ ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. సీడీఎంఏ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోష్న, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డులోని పార్కులో బ్లాక్ ప్లాంటేషన్ నిర్వహించి మొక్కలు నాటారు.వీధి కుక్కల నియంత్రణ చర్యలు

వీధి కుక్కల నియంత్రణకు సంబంధించిన చర్యల్లో భాగంగా ఏబీసీ కెన్నెల్‌ను సందర్శించారు. అక్కడికి తీసుకురాబడిన కుక్కలకు పిల్లలు కనకుండా శస్త్రచికిత్సలు నిర్వహించాలని సూచనలు చేశారు.

కంపోస్ట్ కేంద్రం %–% కాలువల ఏర్పాటుపై దృష్టి

కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి, ఉత్పత్తిలో మిగిలే మురికి నీరు బయటకు వెళ్లకుండా కాలువలుగా ఏర్పాటు చేయాలని డీఈ అధికారికి సూచనలు అందించారు.

మహిళా సంఘాల ఉత్పత్తులకు గుర్తింపు కల్పించాలి

నగరంలోని మహిళా సంఘాల సమైక్యలతో నిర్వహించిన సమావేశంలో, వారు తయారు చేస్తున్న వస్తువులపై సంఘాల పేర్లు, చిరునామాలు, ఫోన్ నెంబర్లు ముద్రించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉత్పత్తుల ప్రాముఖ్యతపై ప్రచారం ద్వారా అమ్మకాలపై దృష్టి సారించాలని సూచించారు. మహిళా సమాఖ్య, సర్ఫ్ సభ్యులు తయారు చేసిన వంటకాలను పరిశీలించి అభినందన తెలిపారు.

మురికి కాలువ%–%రోడ్ వైడెనింగ్ అంశం

మురికి కాలువ ప్రాంతాన్ని సందర్శించి, రేలింగ్, మెష్ ఫెన్సింగ్ ఏర్పాటుపై సూచనలు చేశారు. దీనికి స్పందనగా కమిషనర్, రోడ్ వైడెనింగ్‌లో భాగంగా తాత్కాలికంగా మెష్ తొలగించామన్నారు.

వాణిజ్య లైసెన్సుల పరిశీలన

వ్యాపార లైసెన్సుల మంజూరుకు సంబంధించిన ప్రక్రియను పరిశీలించారు. అవసరమైన చోట మెరుగుదలలు చేయాల్సిన అవసరం ఉందని సూచనలిచ్చారు.ప్రభుత్వ పాఠశాల%–%నర్సరీ కేంద్ర సందర్శన

ప్రభుత్వ పాఠశాలలో న్యూరల్ పెయింటింగ్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీ కేంద్రంలో మొక్కలు బాగా పెరిగి ఉన్నాయని, వాటిని పారిశ్రామిక ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న పార్కుల్లో నాటాలని సూచించారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

★బడంగ్ పేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

★టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్ (జూన్ 19): రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని బడంగ్ పేట కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు మాజీ మేయర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బడంగ్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘువేందర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా అల్మాస్ గూడ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలల్లో నవారు మల్లారెడ్డి పలువురు నాయకులు కలిసి కట్ చేసి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, బద్దం రాము గౌడ్, గిరి ముదిరాజ్, సిరిగని సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లిలోనీ సలీమ్ పటేల్ పౌందేషన్ ద్వారా విద్యార్థులకు సాక్సు. బూట్ల పంపిణీ

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్::20): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన సలీమ్ పటేల్ పౌందేశన్ ద్వారా ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు దాదాపు 100. మంది విద్యార్థుల కు మన గ్రామ పెద్దలు మీ పౌండ్ శాన్ ద్వారా విద్యార్థులకు పంపిణీ చేయాలని వారు కోరారు. గ్రామస్థుల కోరిక మేరకు పంపిణీ కార్యక్రమం విజయవంతం జరిగిందని అజమ్ పటేల్ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం సలీమ్ పటేల్ మనవడు జూనియర్ సలీమ్ పటేల్ ద్వారా ప్రతి విద్యార్థికి సాక్సులు. మరియు భూట్లు 100. మంది విద్యార్థుల కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల ఎం ఈ ఓ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి సలీమ్ పటేల్ ఈ పాఠశాలకు ఎంతొ సహాయ సహకారాలు అందించరాని ఆయన తెలిపారు. ప్రస్తుతం అతని మనవడు జూనియర్ సలీమ్ పటేల్ ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇలా ఇంకా ముమ్ముందు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయ లని ఆయన అన్నారు. సలీమ్ పటేల్ కుటుంబ సభ్యులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం అజమ్ పటేల్ మాట్లాడుతూ సలీమ్ పటేల్ ఆశయాలను ప్రతి ఏటా నెరవేరుస్తామని ఆయన కృషిచేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సనా సలీమ్ మహమ్మద్ హర్షద్ . ప్రధానోధ్యాయులు శేంకర్. ఉపాధ్యాయ బృందం గీత. సంతోష. ఫాతిమా. బంగారు అంజయ్య. పట్వారీ రాములు గొల్ల బాలయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు నారపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 19) : నారపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిర్వాహణ, చెట్ల కొమ్మల తొలిగింపు పనులతో ఏర్పడు విద్యుత్ అంతరాయానికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఏఈ వి. ప్రదీప్ కుమార్ కోరారు. నారపల్లి సబ్ స్టేషన్ నారపల్లి ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహనం 1 గంటల వరకు వెంకటాద్రీ టౌన్ షిప్, చౌదరిగూడ, విజయ్ పురి కాలనీ, శివాజీ నగర్, ఓయు కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, మధ్యాహనం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏపి మీటీఫీడర్ పరిధిలోని మహాలక్ష్మీ పురం, సప్తగిరి కాలనీ, సురేందర్ రెడ్డి నగర్ కాలనీ, బాబా నగర్, గణేష్ నగర్, నారపల్లి ప్రాంతాలలో ఏర్పడు విద్యుత్ అంతరాయానికి సంబంధిత ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

# రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానం:దేప భాస్కర్ రెడ్డి

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కాంగ్రెస్ శ్రేణులు






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):రక్తదానం చేయడం మరో వ్యక్తికి ప్రాణదానంగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం, తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సరూర్నగర్ డివిజన్, కొత్తపేట చౌరస్తాలో ఎన్ఎస్ యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారని అన్నారు. భారతదేశ భవిష్యత్తు ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని అన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రెండు పర్యాయాలు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చిన దేశం కోసం, పార్టీ కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా, దేశ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలు తెలుసుకున్న గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. దేశ ప్రజలను ఏకం చేసి, వారి సమస్యలను వినడం, వాటిని లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసి, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి వారికి అండగా నిలిచిన వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. భారతదేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన ఉన్నారని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, యాదయ్య, శ్రీధర్, విష్ణువర్ధన్ రెడ్డి, దంతోజు నరసింహ చారి, సామిడి చరణ్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు సమత, అరుణ, యాదిరెడ్డి, వెంకటేష్ గౌడ్, ధనరాజ్, ఇమ్రాన్ అలీ, జంగారెడ్డి, యూనుస్, సంతోష్, కౌశిక్ రెడ్డి, అఫ్జల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్‌పల్లి ఐఎన్‌టియుసి అధ్యక్షుడిగా నవీన్ గౌడ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):జల్ పల్లి మున్సిపాలిటీలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చింతకింది నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం నవీన్ గౌడ్ కు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ (ఐఎన్ టియుసి) కాంగ్రెస్ పార్టీ పారిశ్రామిక విభాగం కింద కార్మికులను, అసంఘటిత కార్మికులను, సంఘటిత పరచడానికి జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన నవీన్ గౌడ్ కు బాధ్యతలు అప్పగిస్తున్నామని అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలోని అన్ని సంబంధిత అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలు యజమాన్యాలు నవీన్ గౌడ్ కు సహకారం అందించాలని కోరారు. అనంతరం నవీన్ గౌడ్ మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్మికులను చైతన్యపరిచి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్ రామ్ ను బుధవారం సామాజిక సంఘకర్త ఘనాటే రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. జల్ పల్లి మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుంటారని రాజు కమిషనర్ ను కొనియాడారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి, జల్ పల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని అన్నారు.

## చిన్నగోల్కొండలో నీ పెత్తనం మాకొదయ్యా

### శంషాబాద్ బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాల్రాజ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 19) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని చిన్నగోల్కొండ గ్రామంలో మాజీ సర్పంచ్ భర్త రైతుల వద్ద భూములు తన అనుచరులతో కొనిపించి డబ్బులు చెల్లించకుండ ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే ఈ చర్యలు ఆపాలి ఇకనుండి చిన్నగోల్కొండలో నీ పెత్తనం మకొద్దనీ... భారతీయ జనతా పార్టీ శంషాబాద్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాల్రాజ్ మీడియా సమావేశంలో అన్నారు. చిన్నగోల్కొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 1 నుంచి 220 వరకు ప్రతి నెంబర్లో ఎన్నో ఎకరాల భూమి అతని కనుసన్నలోనే క్రయవిక్రయాలు లావాదేవీలు జరిగాయి ఆయన అనుచరులు పేరుతో లావాదేవీలు నిర్వహించి అమాయక దళిత రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ విమర్శించారు. ఆయన వల్ల గ్రామ ప్రజలే కాకుండా వలసదారులు భూములు కొనుగోలు చేసిన వారిని సైతం ఇబ్బందులకు చేశారని అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని ఇబ్బందులకు గురి చేయడం బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. చిన్నగోల్కొండ గ్రామంలో ఉన్న చెన్నకేశవ ఆయ దుకాణాలను తన అనుచరుకు ఇష్టారాజ్యంగా కట్టబెట్టారు. గ్రామంలో ఎవరూ తనకు ఎదురు చెప్పకుండా వుండాలనే నియంత పోకడలు ఆపాలని బాల్రాజ్ అన్నారు. ప్రభుత్వ అధికారులను సైతం బెదిస్తు కేసులు పెడుతున్నారని అన్నారు. చిన్నగోల్కొండలో ఇతని బాధితులు ఎందరో ఉన్నారు. ఇలాంటి వారితో చిన్నగోల్కొండ ప్రజలకు ఆపద పొంచివున్నందున ఇతన్ని వెంటనే గ్రామ బహిష్కరణ చేయాలని బీజేపీ తరపున బాల్రాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేష్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు, బాబు మాజీ వార్డు సభ్యులు, నర్సింహ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు, సురేష్ వార్డు సభ్యులు ఈ. యాదయ్య, బుచ్చయ్య, కమ్మరి సత్యనారాయణ, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంభాన్ని ఢీకొని బొలెరో వాహనం బోల్తా



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 19): విద్యుత్ స్థంభాన్ని ఢీకొని ఓ బొలెరో వాహనం బోల్తా పడిన ఘటన కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అగపల్లి నుంచి నాగర్‌కర్నూల్‌కు పశువుల దాన లోడుతో వెళ్తున్న బొలేరో వాహనం కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద శ్రీశైలం – హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బొలేరో వాహనం డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. విద్యుత్ తీగలు నేలపై పడడంతో ఆ సమయంలో ఘటన స్థలంలో ఎవ్వరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని కడ్తాల్ పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. పహాడీ షరీఫ్ 11 కెవి ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10:నుండి మధ్యాహ్నం 12:గంటల వరకు, మధ్యాహ్నం 3:గంటల నుండి సాయంత్రం 5:గంటల వరకు పహాడీ షరీఫ్ దర్గా, ఎస్సీ బస్తి, అక్బర్ ఫంక్షన్ హాల్, జిపి ఆఫీస్, పోలీస్ స్టేషన్, మామిడిపల్లి, అలిగూడ, మంచు టౌన్షిప్, 777 లైన్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సహకరించాలని ఏఈ ఎల్.వి సత్యనారాయణ తెలిపారు.

### శంకర్పల్లి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 19) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి శంకర్పల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. గురువారం రోజున శంకర్పల్లి మండలంలోని జన్వాడలోని సర్వే నెంబర్ 724లో గల 1-20 ఎకరాల భూమిని మరొకరికి విక్రయించగా, ఓమిని రిజిస్ట్రేషన్ చేయడానికి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురేందర్ తో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం రిజిస్ట్రేషన్ అయ్యాక తిరిగి నగరానికి వెళ్లిపోయారు.

## ఇద్దరు కుమారులతో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 19):ఇద్దరు కుమారులతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జాతావత్ వెంకటేష్ తన భార్య పిల్లలతో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ, నిత్య ఎంక్లేవ్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఈనెల 17న రాత్రి 7: గంటలకు తన భార్య అతనితో గొడవ పడింది. దీంతో అతను తన భార్యపై చేయి చేసుకున్నాడు. అనంతరం తన డ్యూటీకి వెళ్లాడు. మరుసటి రోజు 18న ఉదయం 6 గంటలకు తన డ్యూటీ నుండి ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంట్లో తన భార్య పిల్లలు కనిపించలేదు. తన భార్య పిల్లల కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో జాతావత్ వెంకటేష్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్యతో పాటు పెద్ద కుమారుడు సుశాంత్, చిన్న కుమారుడు శ్రీశాంత్ ఉన్నారని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ద్విచక్ర వాహనాన్ని డికొట్టిన అశోక్ లెల్యాండు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:20): మండల పరిధిలోని పీర్జాపుర్ గ్రామము నుండి ఎది ర కు చెందిన శివానంద ను గురువారం నాడు టాటా ఏ సి డికొట్టింది. చౌదరి గూడెం సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం నాడు ఉదయం 11. గంటల సమయములో ఎది ర గ్రామానికి చెందిన భూచన్నొల్ల శివా నంద్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై పీర్జాపూర్ నుండి ఎది ర గ్రామానికి వస్తుండగా వెనుక వైపు నుంచి అశోక్ లెల్యండ్ బండి దికొట్టింధ నీ ఎస్ ఐ విజయ్ తెలిపారు. శివా నందు కు బలంగా తలకు తీవ్రమైన రక్త గాయమైంది ఎస్ ఐ తెలిపారు. అశోక్ లేల్యండ్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ద్విచక్ర వాహన న్ని డికొట్టిందని తెలిపారు. బాధితుని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించి అశోక్ లెల్యండు డ్రైవర్ సౌరబ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.